

INDEX TO ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

FIRST SESSION OF THE FIRST LEGISLATIVE ASSEMBLY UNDER THE CONSTITUTION OF INDIA AFTER THE FORMATION OF THE ANDHRA STATE

1953

Monday, the 23rd November 1953.

Volume I—Nos. I to VII.

PRINTED BY THE SUPERINTENDENT
GOVERNMFNT PRESS
KURNOOL
1954

PRICE. 6 annas

ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES.

FIRST SESSION OF THE LEGISLATIVE ASSEMBLY UNDER THE CONSTITUTION OF INDIA.

Volume I (Nos 1 to 7).

TABLE OF CONTENTS.

Monday, the 23rd November 1953.

Tuesday, the 24th November 1953.

Thursday, the 26th November 1953.

Friday, the 27th November 1953.

1–4.

PAGES

Saturday, the 28th November 1953.

Monday, the 30th November 1953.

Tuesday, the 1st December 1953.

INDEX TO ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES.

FIRST SESSION OF THE LEGISLATIVE ASSEMBLY UNDER THE CONSTITUTION OF INDIA. (AFTER THE FORMATION OF ANDHRA STATE.)

Volume I. (Nos. 1 to 7.)

23rd, 24th, 26th, 27th, 28th, and 30th, November and 1st December 1953.

C

PAGE

K—cont. PAGES

L

L—*cont.*

M

N

N—cont.

P

P—*cont.* PAGE

R

R—*cont.* PAGES

S

S—*cont.* PAGES

T

V

V—cont

PAGES

V—*cont.* PAGES

Y

Issued—26-5-1954



ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

MONDAY, 23 rd NOVEMBER 1953

VOLUME 1—No. 1

CONTENTS

PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS
BY GORDON PRESS, GUNTUR - 2.
1 9 5 4

PRICE, 6 *annas*

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

PRINCIPAL OFFICERS.

SPEAKER *

The Hon. Sri N. VENKATRAMAIYA

DEPUTY SPEAKER †

Sri P. SURYACHANDRA RAO

PANEL OF CHAIRMEN §

1. Sri T. LAKSHMINARAYANA REDDI
2. Sri G. NAGABHUSHANAM
3. Sri N. V. RAMA RAO
4. Sri R. LAKSHMI NARASIMHAM DORA

Secretary to the State Legislature.

Sri G. V. CHOWDARY, LL. B. (London), Barrister-at-law

Deputy Secretary to the State Legislature.

Sri M. SURYA RAO, B. A., B. L.

---

* Elected on 23rd November 1953.
† Elected on 24th November 1953.
§ Nominated on 26th November 1953.

LIST OF MEMBERS OF THE ANDHRA STATE LEGISLATIVE ASSEMBLY WITH THEIR CONSTITUENCIES.

Serial number.	Name of member.	Name and class of constituency.
1	Adikesavalu Naidu, K.	Chandragiri
2	Anjaneyalu, G.	Bandar
3	Appala Naidu, K.	Srikakulam—General
4	Appalaswami, Bojja	Amalapuram-Reserved
5	Appa Rao Bahadur, Raja Meka Rangayya.	Nuzvid
6	Atchannaidu, T. C.	Cheepurupalli-General
7	Audinarayana Reddi, Y.	Rayachoti
8	Balanarayana Reddi, K.	Proddatur
9	Bapaiah Chowdary, M.	Bellamkonda
10	Bapanna Dora, K.	Bhadrachalam—Reserved
11	Bapanayya, G.	Divi—Reserved
12	Bapu Naidu, P.	Yellamanchili
13	Basivi Reddi, D.	Penugonda
14	Chandra Ramalingaiah	Divi—General
15	Chenchurama Naidu, K.	Kandukur—General
16	Chidanandam, V.	Badvel
17	Chinnamma Reddi, P.	Chittoor—General
18	Chudamani Deo, V. C.	Parvatipuram
19	Dasaratharamaiah Naidu, D.	Rapur
20	Doraikannu, M.	Tiruttani—Reserved
21	Gajapathi Raju, P. V. R.	Vizianagaram-General
22	Gangayya Naidu, B.	Madugole
23	Gopalakrishna Reddi, P.	Gudur
24	Gopalakrishnaiah, Vavilala.	Sattenapalli
25	Govinda Rao, K.	Anakapalle
26	Gunnayya, P.	Cheepurupalli—Reserved
27	Hanumantha Rao, M.	Repalle
28	Indrayya, Ch.	Tanuku
29	Joseph, G.	Amartalur
30	Kasireddy, S.	Darsi
31	Kondayya. G. C.	Atmakur
32	Kotaiah, P.	Chirala
33	Koti Reddi, K.	Cuddapah

34	Kotamma Reddi, Srimathi Thamma	Prattipadu
35	Krishnam Raja Bahadur, Raju, V. V.	Tuni
36	Krishnamurthy Rao, B.	Punganur
37	Krishna Rao, K.	Nellore—General
38	Krishna Rao, Y. V.	Bhadrachalam—General
39	Kune Rao, M.	Chintalapudi
40	Lakshmana Das, L.	Pathapatnam—General
41	Lakshminarayana Reddi, T.	Penukonda
42	Lakshmanaswami, M.	Kankipadu
43	Lakshmayya, D.	Mangalagiri
44	Lakshmi Narasimham Dora, R.	Tekkali
45	Lakshminarasa Raju, B.	Narasapur-General
46	Latchanna, G.	Sompeta
47	Malakondayya, K.	Ongole—Reserved
48	Mallayya, T.	Adoni—Reserved
49	Murthy Raju, Ch.S.R.V.P.	Tadepalligudem
50	Nagabhushanam, G.	Rayadrug
51	Nageshwara Rao, G.	Razole—General
52	Nagi Reddi, T.	Anantapur
53	Narasimha Rao, N. V. L.	Guntur
54	Narasimha Reddi, P.	Rajampet-General
55	Narayana, Kavali	Srikakulam—Reserved
56	Narayanappa, S.	Kalyandrug—General
57	Narayana Raju, D.	Undi
58	Narayanasamy, M.	Ongole—General
59	Neeladrirao Reddi, Asi	Ichapuram
60	Padmanabha Raju, K.V.S.	Alamanda
61	Pattabhi Ramaiah, K.	Ramachandrapuram
62	Pattabhiramarao, S. B. P.	Pamarru
63	Pentannaidu, M.	Pathapatnam—Reserved
64	Potha Raju, T.	Vijayavada
65	Prabakara Choudary, C.	Rajahmundry
66	Prakasam, T.	Srungavarapukota
67	Pulla Reddi, C.	Nandikotkur
68	Pundarikakshacharyulu, P	Honjaram
69	Rajagopala Rao, K.	Gudivada—General
70	Rajeswara Rao, M.	Kovur—Reserved
71	Ramabhadra Raju, N.	Amalapuram-General
72	Ramabrahmam, D.	Palmaner

73	Ramachandra Rao, P. S.	.... Kovur—General
74	Ramakrishna Reddi, B.	.... Kavali
75	Ramalinga Reddi, H.	.... Adoni—General
76	Ramamurthy, K.	.... Golugonda-General
77	Rama Rao, G.	.... Gudivada—Reserved
78	Rama Rao, N. V.	.... Burugupudy
79	Rama Rao P.	.... Tiruvur
80	Rama Rao, V.	.... Kanchikacherla
81	Ramasamy, Thota	.... Peddapuram
82	Ramesam, K. V.	.... Chodavaram
83	Rama Reddi, A.	.... Duggirala
84	Ramaiah, K.	.... Jammalamadugu
85	Ramaiah Chowdary, K.	.... Udayagiri
86	Ranga Rao, K.	.... Chilakaluripet
87	Ranga Reddi, P.	.... Cumbum
88	Rao, C. V. K.	.... Kakinada- General
89	Sangannaidu, P.	.... Palakonda
90	Sanjeeva Reddi, N.	.... Kalahasti
91	Sanjivayya, D.	.... Kurnool—Reserved
92	Sankara Reddi, N.	.... Kurnool—General
93	Sankarayya, B.	.. Kovur
94	Santhappa, K.	.. Kalyandrug-Reserved
95	Satyanarayana, G.	.. Eluru
96	Satyanarayana Dora, H.	.. Narasannapeta
97	Satyanarayana Reddi, P.	.. Anaparti
98	Seetharamaiah, D.	.. Madanapalle
99	Shanmugam, K.	.. Kandukur-Reserved
100	Siddanna Gowd, R.	.. Madagasira
101	Sivarami Reddi, N.	.. Kamalapuram
102	Sivasankara Reddi, G.	.. Hindupur
103	Sri Krishna, V.	.. Bapatla
104	Srinivasulu, K.	.. Dharmavaram
105	Srungaram	.. Chittoor-Reserved
106	Subba Raju, B.	.. Bhimavaram
107	Subba Reddi, K.	.. Palnad
108	Subba Reddi, M.	.. Nandyal
109	Subbarayudu, C.	.. Tadpatri
110	Sudarsana Varma, R.B.V.	.. Karvetnagar
111	Suryachandrarao, P.	.. Alampuram
112	Suryanarayana, G.	.. Vizianagaram—Reserved
113	Suryanarayana, K.	.. Bheemunipatnam
114	Suryanarayana Raju, Raja Sagi.	.. Payakaraopeta
115	Syamasundara Rao, P.	.. Narasapur-Reserved

116	Thimma Reddi, P.	.. Pileru
117	Varadachari, K.	.. Tiruttani—General
118	Veerabhadram, M.	.. Paravada
119	Veeranna Padal, K.	.. Golugonda-Reserved
120	Vema Reddi, K. V.	.. Kadiri
121	Vemaiah, S.	.. Nellore—Reserved
122	Venkaiah, K.	.. Ponnur
123	Venkatajagga Rao, R.	.. Pithapuram
124	Venkata Kurmi Naidu, K.	.. Bobbili
125	Venkataramaraju, A.	.. Razole—General
126	Venkatramaiah, N.	.. Narasaraopet
127	Venkatasetty, K.	.. Dhone
128	Venkatasivaiah, P.	.. Vinukonda
129	Venkatasubba Reddi, M.	.. Koilkuntla
130	Venkatasubba Reddi, T.N	.. Ghattu
131	Venkatasubbayya, P.	.. Rajampet—Reserved
132	Venkatasubramaniam, A.	.. Kaikalur
133	Venkatayya, N.	.. Markapur
134	Venkateswarlu, P.	.. Jaggayyapet
135	Venkatanarayana Dora, K	.. Saluru
136	Venkataramaiah, A.	.. Tenali
137	Venkata Rao, Saka	.. Kakinada-Reserved
138	Venkataswami Reddi, P.	.. Venkatagiri
139	Viswanatham, T.	.. Visakhapatnam
140	Yellamanda Reddi, G.	.. Kanigiri

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Monday, the 23rd November 1953.

FIRST SESSION OF THE FIRST LEGISLATIVE ASSEMBLY CONSTITUTED UNDER THE CONSTITUTION OF INDIA.

The House met in the Assembly Chamber, Kurnool, at ten of the clock, Temporary Speaker (Sri N. V. L. Narasimha Rao) in the Chair.

[*Note:*—(*) An asterisk at the commencement of the speech indicates correction by the Member.]

I. SWEARING-IN OF MEMBERS.

TEMPORARY SPEAKER: (Sri N. V. L. Narasimha Rao):—గౌరవ సభ్యమహాశయులారా, భారత రాజ్యాంగ చట్టము 178 వ అనుచ్ఛేదము ప్రకారము ఆంధ్రరాష్ట్ర శాసన సభాధ్యక్షుని ఎన్నుకొను వరకును అట్టి అధ్యక్షుని యొక్క కర్తవ్యములు నిర్వహించుటకు భారత రాజ్యాంగ చట్టము యొక్క 180(1) అనుచ్ఛేదము క్రింద ఆంధ్రరాష్ట్ర గవర్నరు నన్ను తాత్కాలిక అధ్యక్షునిగా నియమించినారనే సంగతి గౌరవ సభ్యులందరకును విశదమే; భారత రాజ్యాంగ చట్టముక్రింద ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర శాసన సభయొక్క తొలి సమావేశమునకు మిమ్ముల నందరిని ఆహ్వానించుటకు నేను మిగుల సంతసిస్తున్నాను.

మన దేశములో భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు మన ఆంధ్ర రాష్ట్రము మార్గదర్శకమై యున్నది. అభిజ్ఞసభ లేకయే ఏకైక శాసన సభతోనే రాష్ట్రమును పరిపాలించుటకు మన రాష్ట్రమే మొట్టమొదటిది. సదస్యులైన తమకు బహుళములైన స్వాతంత్ర్య పురస్సర హక్కులున్నను వాటితోబాటు బాధ్యత పరంపరల తమకు గుర్తుకు తెచ్చుచున్నాను. ఆంగ్ల దేశములో ప్రజా ప్రతినిధి సభకున్నూ న్యాయస్థానములకున్నూ ఉన్నతాధికారము కొరకు వాద ప్రతివాదములు జరుగుచున్నందువల్ల ఒక రొకరికి మధ్య సామరస్యములకు ప్రయత్నములు జరుపబడుచున్నవి. పార్లమెంటు సభ్యులకు ఉన్నటువంటి స్వాతంత్ర్యములు, అధికారములు, సౌకర్యముల విషయములలో న్యాయస్థానములు యిచ్చిన తీర్పులకు

[Sri N. V. L. Narasimha Rao] [23rd Novemder 1953

పార్లమెంటువారు లొంగడముగాని లేక న్యాయస్థానములను బాధ్యులను జేసే పార్లమెంటువారుచేసిన తీర్మానములను న్యాయస్థానములు ఒప్పు కున్నట్లు సంభవించుటలేదు. ఈ విధముగా ఉన్నతాధికారమును గురించిన తగువు యింతవరకు తీర్మానించబడకుండా పదేపదే భూప్రదక్షిణరీతి తిరుగు లాడుచున్నది.

చట్టనిర్మాణాధికారము పార్లమెంటుకున్నూ, చట్ట నిర్వహణములో న్యాయస్థానమునకున్నూ ఉన్నతాధికారము కలిగియుండేటట్లు ఇంచుమించు స్థిరరూపము దాల్చుచున్నవి. అదృష్టవశాత్తు మన దేశములో రాజ్యాంగ చట్టమువల్ల న్యాయస్థానాధికారములును నిర్ణయించబడినవి. అధికారము లను, స్వాతంత్ర్యములను, సౌకర్యములను అనుభవిస్తూ న్యాయస్థానముల యొక్క జోక్యమునకు బద్ధులు కాకుండా మన శాసనసభ పరులకు ఈర్ష్య కలిగించే స్థానములో నున్నది. కాబట్టి, ఇంగ్లండుదేశమందున్న పార్ల మెంటువలె గాక, క్రొత్త స్వాతంత్ర్యములను సృష్టించుటకున్నూ, నిర్ణ యించుటకున్నూ, శాసించుటకున్నూ న్యాయస్థానములతో నిమిత్తము లేకుండా, అధికారములను, స్వాతంత్ర్యములను, సౌకర్యములను చేకూర్చు కొనుటకు మన శాసనసభకు ప్రత్యేక అధికారము లున్నవి. రాజ్యాంగ చట్టము, మూడవ భాగములో నుదహరించబడిన ప్రాచీల ననుసరించి పార్లమెంటు స్వాతంత్ర్యములు వ్యక్తిగత మూలాధికారములను వ్యతిరే కిస్తున్నప్పుడు ఉన్నతాధికారము పార్లమెంటుదేగాని, సుప్రీంకోర్టుకుగాని, హైకోర్టులకుగాని, ఏ విధమైన అధికారము లేదు. ఏకైక పౌరసత్వము, ఏకైక ప్రజా సామ్రాజ్యము, ఏకైక ప్రజా సార్వభౌమత్వము స్వతంత్రాధి కారములు గల వివిధ రాజ్యములతో కూడియున్నది మన భారత సమిష్టి రాజ్యము. ఏతత్ స్వరూప నిర్ణయము యీ విధముగా పొందుపరుప బడినది :—

(1) అధికారములలో గాని, స్వాతంత్ర్యములలోగాని మరి ఇతర సౌకర్యములలోగాని, యూనియన్ పార్లమెంటుగాని, రాష్ట్ర శాసనసభలు గాని, సుప్రీంకోర్టుకుగాని, హైకోర్టుకుగాని, ఏ విధముగాను హోదాలోగాని, అధికారములలోగాని ఎన్నటికి లొంగినవి కావు. అందువల్ల పార్లమెంటు గాని, శాసనసభగాని, న్యాయస్థానముల అధికారములకు లొంగియుండ లేదు. న్యాయస్థానములయొక్క నిరోధ పరంపరలకుకూడ ఏ విధంగాను అడ్డు కాజాలవు.

23rd November 1953] [Sri N. V. L. Narasimha Rao]

(2) పార్లమెంటుకున్నూ, శాసనసభలకున్నూ గల అధికారములు, స్వాతంత్ర్యములు, సౌకర్యములు న్యాయస్థానములకు అతీతములై యున్నవి. అదిన్నికాక, సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని, పార్లమెంటు, శాసనసభల యొక్క అధికారాలు, స్వాతంత్ర్యాలు, సౌకర్యాలయొక్క ఉనికి, మొదలైనవి న్యాయస్థానములవల్ల ప్రశ్నింపబడనేరవు. వాటిని నిర్ణయించుటలోగాని, సృష్టించుటలోగాని, విచారించుటలోగాని, వాటియొక్క చెల్లుబడిని గురించి పార్లమెంటుకున్నూ, శాసనసభలకున్నూ మాత్రమే అధికారము వున్నది. ఒకవేళ, వ్యక్తిగతంగా అవి వ్యతిరేకిస్తున్నప్పుడు వాటినిగురించిన తగువు యిందువల్ల నివారింపబడుచున్నది. స్వాతంత్ర్య నిరోధకులనుగాని, అధికారమును హోదాను అవమానపరచినవారినిగాని, శిక్షించుటకు పార్లమెంటుకు, శాసనసభకు పూర్తి అధికారముగలదు. కాని అట్టి విషయములలో న్యాయస్థానములకు ఏవిధమైన జోక్యము వుండు అవకాశములేదు.

(3) రాష్ట్ర శాసనసభ ప్రదేశ పరిమితికి వెలుపలగూడ ఎవరైనను అవమానపరచిన ఎడల, అరెస్టు వారంటును జారీచేయడములో శాసనసభకు పూర్తి అధికారము గలదు. ఇది న్యాయవిరుద్ధముగాదు. శక్తివంతమైన అధికారిగాని, స్టేటుకోర్టు గాని లేక సాధారణ న్యాయస్థానముల వుత్తరువులవల్ల జారీకాబడువంటి వారంటు, న్యాయసమ్మతమైనదియు, జారీ చేయబడదగు నదియు అయియున్నది.

(4) పార్లమెంటు స్వాతంత్ర్యములను అవమానపరచినప్పుడు జారీచేసిన అరెస్టు వారంటును జోక్యము కలుగజేసుకొని రద్దుచేసే సందర్భములో న్యాయస్థానములకు ఏలాటి హక్కు లేదు. ఈ విషయములో హక్కు పార్లమెంటు, శాసనసభలదేగాని, న్యాయస్థానములకు ఏలాటి హక్కు లేదు. ఆ వారంటు న్యాయసమ్మతమైనది అవునా, కాదా, అనే విచక్షణ పార్లమెంటుకు, శాసనసభలకు వున్నది. న్యాయస్థానములకు ఏ విధంగాను లేదు.

(5) పార్లమెంటు స్వాతంత్ర్యములను అవమానపరచినప్పుడు, ఆ అవమానమును విచారించి శిక్షించు హక్కు శాసనసభదేగాని న్యాయస్థానములకు ఎంతమాత్రము వుండదు.

ఇంతవరకు మహత్తరమైన ఈ శాసనసభయొక్క ప్రతిభావంతములైన హక్కుల స్వాతంత్ర్యములు విశదీకరించితిని. ఈ నాడు నేను శాసన

[Sri N. V. L. Narasimha Rao] [23rd November 1953

సభ్యులకు కలిగినటువంటి స్వాతంత్ర్యములను పేర్కొనుట, వారికి అందువల్ల గలుగు బాధ్యత పరంపరలను వారి దృష్టికి తెచ్చుటకై యింత విపులముగా మనవిచేసి యుంటిని. ఈ సందర్భములో మద్రాసు గవర్నరు గారు ఉభయ శాసనసభ్యుల సమావేశములోని ఉపన్యాసమును మీకు జ్ఞాపకంచేస్తున్నాను. అందులో ప్రజాస్వామిక రాజ్యాంగచట్టము ననుసరించి లభించిన రాజ్యముయొక్క నిర్వహణము ప్రజల భుజస్కంధములపై యున్నదని చెప్పబడియున్నది. మహాజనులు వారియొక్క విధిని నెరవేర్చుకున్నారు. నిర్దుష్టమైన ప్రతిజ్ఞా సమయములను సాధించి శాసించుటకు సదస్యులైన మీయొక్క భుజస్కంధములపై నున్నది. అవన్నియు ఆదర్శప్రాయముగా చేయుటకు కూడా మీ యందే యున్నది.

ఇతర భాషాప్రయుక్త రాష్ట్రావతరణ గౌరవ సభ్యులు యిందు సాధించు జయముమీద ఆధారపడియున్నది. గనుక తాము ఎంత త్వరితముగ జయప్రదము చేసినట్లయితే అంత త్వరితముగ ఇతర భాషాప్రయుక్త రాష్ట్రాలు గూడా అవతరించగలవని నా నమ్మకము. అంతేకాకుండా, ఆయా రాష్ట్ర ప్రజలయొక్క కృతజ్ఞతను గూడా మనము శాశ్వతముగ గణించినవారమగుదుము. గనుక ఈ విషయములో సభాసదస్యులందరు అరమరక త్వరితగతిని ఇతర భాషాప్రయుక్త రాష్ట్రావతరణాలకు కృషి చేయుదురని ఆశించుచున్నాను. దధీచిని మరిపించు ఆత్మ బలిదానము చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహాశయులు మన రాష్ట్రము నవతరింపజేసి, త్రిలింగాత్మకమైన ఉజ్జ్వల కృష్ణా, గోదావరి, తుంగభద్ర మహానది యుక్తమైనను, నిరంతరక్షామ, నిస్పృహా, దుర్భిక్ష పిశాచములకు చిక్కి కృశించుచున్న తెలుగుదేశమును దాస్యవిముక్తి ఎట్లుచేయగలిగెనో మీకు నేను వేరే మనవిచేయ నవసరములేదు.

ప్రజా దేశసేవా నిమగ్నులై, పడియున్న ఉజ్జ్వలమూర్తులు తమలో చాలామంది యున్నారు. మూడుకోట్ల ఆంధ్రులు సుభిక్షముగాను, సమైక్యతతోను, సౌభ్రాతృత్వముతోను, సుహృద్భావముతోను, జీవయాత్ర కడతేర్చు ప్రణాళికను సంఘీభావంతో ఔన్నత్యమునకు తెత్తురనిన్ని, సాధించి శాసించగలరనిన్ని ఆశించుచున్నాను.

ప్రతి సభ్యుడును తన స్థానమును స్వీకరించుటకు ముందు ఇండియా సంవిధానము యొక్క 188 వ అనుచ్ఛేదము ననుసరించి గవర్నరు సమక్ష

23rd November 1953] [Sri N. V. L. Narasmiha Rao]

మునగాని, లేక అందు నిమిత్తము ఆయనచే నియుక్తి చేయబడిన ఒక వ్యక్తి సమక్షమునగాని, ప్రమాణము లేక ప్రతిజ్ఞచేసి చేవ్రాలుచేయవలసియున్నది. దానిప్రకారము ఆంధ్రరాష్ట్ర గవర్నరు నా సమక్షమున మీారందరు ప్రమాణము లేక ప్రతిజ్ఞచేయుటకుగాను నన్ను తాత్కాలిక అధ్యక్షునిగా నియుక్తి చేశారని మీాకందరకు మనవిచేయుచున్నాను.

ఈ విషయములో ఇంతవరకు శాసన సభలో అనుసరించబడిన విధానమును బట్టి మీా రందరు ప్రమాణముగాని లేక ప్రతిజ్ఞ గాని నా సమక్షమున చేయుటకు, ప్రప్రథమముగా గౌరవనీయులైన మంత్రులును, తరువాత ప్రతిపక్ష నాయకుని, అటు తరువాత శాసన సభాకార్యాలయమునకు పంపబడిన పేర్ల ననుసరించి పార్టీనాయకులను, వారి తరువాత మాజీ మంత్రులను, తరువాత ప్రభుత్వ పక్షనాయకుని, ఆఖరున ఆంధ్రరాష్ట్ర శాసనసభ్యుల పేర్లు ప్రచురింపబడిన అకార పట్టి ప్రకారము సభ్యులను ఒక్కొక్కరిని వరుసగా పిలువమని శాసన సభాకార్యదర్శి గారిని నేను కోరదలచియున్నాను.

ఇందుకనుగుణముగా సభ్యులను ఒక్కొక్కరి పేరు వరుసగా కార్యదర్శి పిలువగానే ఆ సభ్యుడు ప్రమాణముగాని లేక ప్రతిజ్ఞగాని చేయుటకు కార్యదర్శి స్థానమునకు వెళ్లగోరు చున్నాను. సభ్యుడు రాగానే ప్రమాణము లేక ప్రతిజ్ఞచేయు పత్రమును కార్యదర్శి అందజేయగలడు. ప్రమాణస్వీకార పత్రమున నుదహరించిన ప్రకారము సభ్యుడు ప్రమాణము లేక ప్రతిజ్ఞచేసి, అందుకుగాను అక్కడ ఉంచబడిన పుస్తకములో తన చేవ్రాలు చేయవలెను. ఈ కార్యక్రమము జరిపిన తరువాతనే ప్రతి సభ్యుడును ఆంధ్రరాష్ట్ర శాసన సభా సదస్యుడుగా నెంచబడి తన స్థానమును స్వీకరించుటకు అర్హుడు కాగలడు.

ప్రభుత్వ పక్ష గౌరవ సభ్యులకు తప్ప మరెవ్వరికిని శాసన సభలో ఇంతవరకు ఏ స్థానములు ప్రత్యేకించబడలేదు. గనుక గౌరవ సభ్యులు ఖాళీగా వున్న స్థానములలో నేదైనను తాత్కాలికంగా స్వీకరింప వచ్చును. అధ్యక్షుని ఎన్నిక తదుపరి మద్రాసు శాసనసభ 51 నియమము ప్రకారము గౌరవ సభ్యులు స్వీకరించదగు స్థానములను క్రమ పద్ధతిని ఎన్నికైన అధ్యక్షుడు నిర్ధారణ చేయగలరు.

కాబట్టి ఆఖరు పేరుగల సభ్యుడు పిలువబడి ఆయన ప్రమాణముగాని

[Sri N. V. L. Narasimha Rao] [23rd November 1953

లేక ప్రతిజ్ఞగాని చేసేవరకును, గౌరవ సభ్యులు ఇప్పుడు వారు స్వీకరించిన స్థానములలోనే ఆశీనులై యుండగోరు చున్నాను.

నేను నా యొక్క ఉపన్యాసమును ముగించేముందు, గౌరవ సభ్యులకు ఒక విషయము చెప్ప దలచుకున్నాను. శాసన సభాధ్యక్షుని ఎన్నికకు గాను అభ్యర్థులపేర్లు దాఖలు చేయవలసిన పరిమితి కాలము నిన్నటి దినము పగలు పన్నెండు గంటలకు ముగిసినందున, ఇక ఉపాధ్యక్షుని ఎన్నికకు అభ్యర్థుల పేర్లు దాఖలు చేయవలసిన పరిమితి కాలము ఈ దినము పగలు పన్నెండు గంటలకు ముగియునని గౌరవ సభ్యులకు నేను జ్ఞాపకము చేస్తున్నాను.

కార్యదర్శిగారు ఇప్పుడు వరుసగా గౌరవ సభ్యుల పేర్లు పిలుస్తారు. తమరు ఆ విధంగా వచ్చి ప్రమాణ స్వీకారం చేయమని కోరుతున్నాను.

(The Secretary then called the names of the members to take the oath).

The following members took the prescribed oath *:—

1. The Hon. Sri T. Prakasam
2. The Hon. Sri N. Sanjeeva Reddi
3. The Hon. Sri K. Koti Reddi
4. The Hon. Sri T. Viswanatham
5. The Hon. Sri D. Sanjivayya
6. The Hon. Sri S. B. P. Pattabhirama Rao
7. The Hon. Sri P. Thimma Reddi
8. The Hon. Sri G. Latchanna
9. Sri T. Nagi Reddi
10. Sri Y. Audinarayana Reddi
11. Sri R. Lakshminarasimham Dora
12. Sri S. Vemaiah
13. Sri N. Sankara Reddi
14. Sri K. Adikesavalu Naidu
15. Sri G. Anjaneyalu
16. Sri K. Appala Naidu
17. Sri Bojja Appalaswami
18. Sri Raja Meka Rangayya Appa Rao Bahadur
19. Sri T. C. Atchannaidu
20. Sri K. Balanarayana Reddi
21. Sri M. Bapaiah Chowdary

rd November 1953]

22. Sri K. Bapanna Dora
23. Sri G. Bapanayya
24. Sri P. Bapu Naidu
25. Sri D. Basivi Reddi
26. Sri Chandra Ramalingaiah
27. Sri K. Chenchurama Naidu
28. Sri V. Chidanandam
29. Sri P. Chinnamma Reddi
30. Sri V. C. Chudamani Deo
31. Sri D. Dasaratharamaiah Naidu
32. Sri M. Doraikannu
33. Sri P. V. R. Gajapathi Raju
34. Sri B. Gangayya Naidu
35. Sri P. Gopalakrishna Reddi
36. Sri Vavilala Gopalakrishnaiah
37. Sri K. Govinda Rao
38. Sri P. Gunnayya
39. Sri M. Hanumantha Rao
40. Sri Ch. Indrayya
41. Sri G. Joseph
42. Sri S. Kasireddy
43. Sri G. C. Kondayya
44. Sri P. Kotaiah
45. Sri Raja V. V. Krishnam Raja Bahadur
46. Sri B. Krishnamurthy Rao
47. Sri K. Krishna Rao
48. Sri Y. V. Krishna Rao
49. Sri M. Kune Rao
50. Sri L. Lakshmana Das
51. Sri T. Lakshminarayana Reddi
52. Sri M. Lakshmanaswami
53. Sri D. Lakshmayya
54. Sri B. Lakshminarasa Raju
55. Sri K. Malakondayya
56. Sri T. Mallayya
57. Sri Ch. S. R. V. P. Murthy Raju
58. Sri G. Nagabhushanam
59. Sri G. Nageshwara Rao
60. Sri P. Narasimha Reddi
61. Sri Kavali Narayana
62. Sri S. Narayanappa
63. Sri D. Narayana Raju
64. Sri M. Narayanasamy
65. Sri Asi Neeladrirao Reddi

66. Sri K. V. S. Padmanabha Raju
67. Sri K. Pattabhi Ramaiah
68. Sri M. Pentannaidu
69. Sri T. Potha Raju
70. Sri C. Prabakara Choudary
71. Sri C. Pulla Reddi
72. Sri P. Pundarikakshacharyulu
73. Sri K. Rajagopala Rao
74. Sri M. Rajeswara Rao
75. Sri N. Ramabhadra Raju
76. Sri D. Ramabrahmam
77. Sri P. S. Ramachandra Rao
78. Sri B. Ramakarishna Reddi
79. Sri H. Ramalinga Reddi
80. Sri K. Ramamurty
81. Sri G. Rama Rao
82. Sri N. V. Rama Rao
83. Sri P. Rama Rao
84. Sri V. Rama Rao
85. Sri Thota Ramasamy
86. Sri K. V. Ramesam
87. Sri A. Rama Reddi
88. Sri K. Ramaiah
89. Sri K. Ramiah Chowdary
90. Sri K. Ranga Rao
91. Sri P. Ranga Reddi
92. Sri C. V. K. Rao
93. Sri P. Sangannaidu
94. Sri B. Sankarayya
95. Sri K. Santhappa
96. Sri G. Satyanarayana
97. Sri H. Satyanarayana Dora
98. Sri P. Satyanarayana Reddi
99. Sri D. Seetharamiah
100. Sri K. Shanmugam
101. Sri R. Siddanna Gowd
102. Sri N. Sivarami Reddi
103. Sri G. Sivasankara Reddi
104. Sri V. Sri Krishna
105. Sri K. Srinivasulu
106. Sri Srungaram
107. Sri B. Subba Raju
108. Sri K. Subba Reddi
109. Sri M. Subba Reddi

23rd November 1953]

110. Sri C. Subbarayudu
111. Sri R. B. V. Sudarsana Varma
112. Sri P. Suryachandra Rao
113. Sri G. Suryanarayna
114. Sri K. Suryanarayana
115. Sri Raja Sagi Suryanarayana Raju
116. Sri P. Syamasundara Rao
117. Sri K. Varadachari
118. Sri M. Veerabhadram
119. Sri K. Veeranna Padal
120. Sri K. V. Vema Reddi
121. Sri K. Venkaiah
122. Sri R. Venkatajagga Rao
123. Sri K. Venkata Kurmi Naidu
124. Sri A. Venkataramaraju
125. Sri N. Venkatramaiya
126. Sri K. Venkata Setty
127. Sri P. Venkatasivaiah
128. Sri M. Venkatasubba Reddi
129. Sri T. N. Venkatasubba Reddi
130. Sri P. Venkatasubbayya
131. Sri A. Venkatasubramaniam
132. Sri N. Venkatayya
133. Sri Pillalamarri Venkateswarlu
134. Sri K. Venkatanarayana Dora
135. Sri A. Venkatramaiah
136. Sri Saka Venkata Rao
137. Sri P. Venkataswami Reddi
138. Sri G. Yellamanda Reddi

TEMPORARY SPEAKER :— సభ్య మహాశయులంతా ప్రమాణ స్వీకారం చేశారనుకుంటాను. ప్రమాణ స్వీకారం చేయునపుడు చిన్న ప్రమాదం ఒకటి జరిగింది. 'ప్రమాదో ధీమతామపి' అని ఆర్యోక్తి కలదు. ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ కోటిరెడ్డిగారు, వీరు ప్రమాణస్వీకారం చేసిన తరువాత స్పీకరు వద్దనుండి ఆశీస్సులు పొందలేదు. వారు, అందుచేత ఇంకను ఆలస్యము కాలేదుకనుగ, ఈ వేదికపైకి వచ్చి ఆశీస్సులు పొందవలసినదని మనవిచేస్తున్నాను. 11-55 a.m.

[23rd November 1953

(అందుపై ముఖ్య మంత్రి శ్రీ ప్రకాశంగారు, డిప్యూటీ ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ కోటిరెడ్డిగారు వేదికపైకి వెళ్లి స్పీకర్‌తో కరస్పర్శగావించి ఆశీస్సులను పొందారు.)

శ్రీమతి కోటమ్మరెడ్డిగారుదక్క సభ్యమహాశయులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. మరల ఒక చిన్న విషయం మనవిచేయాలి. నాకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వద్దనుంచి ఒక విషయం వచ్చింది. అది శ్రీ ప్రగడ కోటయ్యగారిని గురించి. వారిని గవర్నమెంటువారు విడుదల చేశారు. తరువాత ఇంక జరగవలసినది సాయంకాలం 3 గంటలకు స్పీకర్ యొక్క ఎన్నిక. మరి గౌరవ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వారి point of order తెలుపవలసి ఉంటుంది.

Sri Vavilala Gopalakrishnayya :—నేను ప్రమాణ స్వీకారం చేయునపుడు ప్రమాణపూర్వకంగా అని ప్రమాణ పత్రము చదివితే దైవ సాక్షిగా అన్నానని చెపుతున్నారు. అందువల్ల నేనిది చెప్పవలసివచ్చినది. నేను దైవసాక్షిగా అని అనలేదు.

Sri N. V. L. Narasimha Rao :— 3 గంటలకు సభ తిరిగి సమావేశమవుతుంది. 3 గంటలకు స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. కనుక తమ రంతా రావాలి. ఈలోపల withdraw చేసుకోవటానికి అవకాశం వుంటుంది. తిరిగి 3 గంటలకు సమావేశమవుదాము.

The House then adjourned to meet again at 3 p.m.

After Lunch—3 p.m.

II. ELECTION OF THE SPEAKER.

Sri N. V. L. Narasimha Rao:—అయ్యా, ఇప్పుడు జరగవలసిన కార్యక్రమమును మనవిచేస్తున్నాను. అది యేమిటంటే స్పీకరు యొక్క ఎలెక్షను. ఇక్కడ యిప్పుడు 7 నామినేషన్లు వున్నవి కాని, 5 నామినేషన్లు మట్టుకు విత్‌డ్రా చేసుకున్నారు. ఇంక ఇద్దరు వున్నారు. వారి పేర్లు తమ ఎదుట చదువుతాను. కె. కృష్ణారావుగారు ఒకరు, హనుమంతరావుగారు, సి. పుల్లారెడ్డిగారు ఆమోదకులు.

రెండవది ఎన్. వెంకట్రామయ్యగారు. ఉపపాదకులు రామయ్య చౌదరిగారు. ఆమోదకులు బి. రామకృష్ణారెడ్డిగారు. వీరిద్దరు యిప్పుడు

23rd November 1953] [Sri N. V. L. Narasimha Rao]

పోటీదార్లు—వీరి యిద్దరి మధ్య ఎన్నిక జరుగనున్నది. ఈ ఎలెక్షను విధానము అంతయు తమకు తెలుసును. ఇక్కడ రెండు పెట్టెలు ఉంచబడ్డవి. మన కార్యదర్శిగారు సహాయ కార్యదర్శిగారు ఒక్కొక సభ్యునికి బాలెటు పేపరు యిస్తారు. వారు ఎన్నుకోదలచినవారి పేరుకు ఎదురుగుండా × మార్కు పెట్టాలి. రెండు పెట్టెలు వేరే అని చెప్పనక్కరలేదు. మార్కు పెట్టునప్పుడు రహస్యముగా చేయవలయునని తమను ప్రార్థించుచున్నాను. ఎందుకంటే యిక్కడ అభ్యర్థుల ఎన్నిక జరుగుతున్నపుడు ఫలానా అభ్యర్థికి యివ్వవలసినదని ప్రోత్సాహము జరుగకూడదని ఒక నిషేధము. అందుచేత తమరు ఒక్కొక్కరుగా కార్యదర్శి వద్దకువెళ్లి బాలెటు పేపరును తీసికొనవలయును. సభ్యమహాశయుల పేర్లు కార్యదర్శిగారు పిలచినపుడు వారి వద్దకువెళ్లి బాలెటు పేపరు తీసికొని గుర్తుపెట్టి పెట్టెలో వేయవలసిఉంటుంది. అటుతరువాత మీరు ఎక్కడైతే ఆసీనులైయున్నారో ఆ చోటుకే వెళ్లి కూర్చోవలసియుంటుంది. ఇప్పుడు యెన్నిక ప్రారంభిస్తాము.

సభ్యమహాశయులకు ఒక విషయము మనవిచేస్తున్నాను. ఎన్నిక విషయములో నేను రూల్సు చదివాను. స్పీకరు తన వ్యక్తిగతమైన vote గాని casting vote గాని యిచ్చుటకు అవకాశము ఎక్కడాలేదు. రూల్సు చదివినపుడు ఒక విషయము గమనిస్తారు. ఇద్దరుగాని ముగ్గురుగాని నలుగురుగాని పోటీ చేసినపుడు కనీసపు సంఖ్య వచ్చినవారు ఎన్నిక ఐతే మరల ఎన్నిక జరగవలసివుంటుంది. ఐతే ముఖ్యమైనమాట ఏమిటంటే మిగిలినవా రిద్దరిలో ఎలక్షనులో సమానముగా ఓటు వచ్చినట్లైతే lots draw చేయమనియున్నది. దానినిబట్టి casting vote యిచ్చే అవకాశము కూడా లేదు. అందుచేత ఆరీత్యా చూచుకుంటే స్పీకరుకు యే అవకాశము ఓటు చేయుటకులేదు. అదికాక నన్ను గవర్నరుగారు temporary speaker గా నియమించినప్పుడు permanent speaker యొక్క విధుల నెరవేర్చుటకై అని స్పష్టీకరించబడినది.

[The Secretary called each member and handed over the Ballot papers]

శ్రీ క. కృష్ణారావుగారిని పిలువగా నేను vote చేయుటలేదని అన్నారు.

Sri N. Venkatramaiya :—నా ప్రత్యర్థి అయిన కృష్ణారావుగారు వోటు చేయుటలేదు అన్నారు కాబట్టి నేనుకూడ ఓటు చేయుటలేదు.

[The voting was concluded]

[Sri N. V. L. Narasimha Rao] [23rd November 1953

Sri N. V. L. Narasimha Rao :— ఇక్కడవున్న సభ్యమహాశయులందరు ఓటు చేశారని భావిస్తున్నాను. శ్రీమతి కోటమ్మరెడ్డిగారు రాలేదు. అందుచేత వారి ఓటు తీసికోలేదు.

ఇప్పుడు మన కార్యదర్శిగారు, సహాయ కార్యదర్శిగారు ఓట్లు లెక్కపెట్టెదరు. ఓట్ల పరిశీలనకు సభ్యులైన శ్రీ పి. రంగారెడ్డిగారు, శ్రీ యమ్. వీరభద్రంగారు వారి వారి ప్రత్యర్థుల తరఫున హాజరై ఓట్లు పరిశీలనకు యేర్పాటైనారు. ఇంతవరకు యిచ్చిన వారి ఓట్లు లెక్కపెట్టునపుడు వారు దయచేసి జాగ్రత్తగా పరిశీలించవలసివుంటుంది. ఓట్లు లెక్కపెట్టిన తరువాత దాని పర్యవసానము నేను మనవి చేస్తాను.

[The votes were then counted]

4-30 p. m. Sri N. V. L. Narasimha Rao :— అయ్యా, నా మనవి చిత్తగించండి. లెక్కింపు పర్యవసానము ఇది. ఓటు చేసినవారి సంఖ్య మొత్తము 136. నలుగురు ఓటు చేయలేదు. శ్రీమతి కోటమ్మరెడ్డిగారు రాలేదు. అభ్యర్థులు యిద్దరు ఓటు చేయలేదు. నేనూ ఓటు చేయలేదు. రెండు ఓట్లు నిరాకరింపబడినవి. ఇప్పుడు కృష్ణారావుగారికి వచ్చిన ఓట్లు 48. వెంకట్రామయ్యగారికి వచ్చిన ఓట్లు 86. గనుక వెంకట్రామయ్యగారు అధ్యక్షుడుగ ఎన్నుకోబడ్డారని మనవిచేస్తున్నాను.

ఇంక ఇపుడు జరగవలసిన కార్యక్రమము ఏమిటంటే సభ్యమహాశయుల సంపూర్ణ విశ్వాసము తెలుపునట్లుగా డిప్యూటీ లీడరు ఐన సంజీవ రెడ్డిగారు, ప్రతిపక్ష లీడరు అని చెప్పబడే నాగిరెడ్డిగారు వెంకట్రామయ్య గారిని అధ్యక్ష స్థానమునకు యిద్దరు వారి చేతులు పట్టుకుని చేర్చవలసి యున్నది.

(The Hon. Sri N. Sanjeeva Reddi and Sri T. Nagi Reddi conducted Sri N. Venkatramaiya to the chair. As the Temporary Speaker was vacating the chair, he shook hands with Sri N. Venkatramaiya, who then occupied the chair.)

Temporary Speaker:— నేను వెంకట్రామయ్యగారిని ఆహ్వానించే ముందు అభినందించవలసిన ఆవశ్యకత నాకు ఉన్నది. ఎందుకంటే ముఖ్యంగా వెంకట్రామయ్యచౌదరిగారు మా గుంటూరు వారే. అంతే

23rd November 1953] [Sri Nallapaty Venkatramaiya]

కాకుండా మా యిద్దరిలో నేను బారిష్టరును, ఆయన ప్లీడరు. నాకు ఆయన జూనియరు. ఆయనకు స్పీకరుగా వుండవలసిన లక్షణములు అన్నియుగలవు. వారిని నేను హృదయపూర్వకముగ అభినందిస్తున్నాను.

Sri Nallapati Venkatramaiya :— గౌరవనీయులైన సోదర 4-40 p.m.
సభ్యులారా! ఇది మన ఆంధ్రరాష్ట్రంలో మొదటి శాసనసభ. ఇట్టి శాసన సభకు నన్ను అధ్యక్షునిగా ఎన్నుకుని నాకు ఇటువంటి అపూర్వమైన గౌరవ పదవిని చేకూర్చినందుకు సభవారందరికీ నా హృదయపూర్వకమైన నమస్కారములు అర్పిస్తున్నాను. అయితే యిప్పుడు 140 మంది సభ్యుల్లో 80 పై చిలుకుమంది నాకు వోటు చేశారు. 40 పై చిలుకు నా మిత్రుడు శ్రీ ఖండవల్లి కృష్ణరావుగారికి వోటు చేశారు. అయితే ఇది వోటింగువరకే తప్ప వోటింగు జరిగిన తరువాత ఇతర ఎన్నికల్లోకూడా ఇంతే—ప్రత్యర్థులుగా నిలబడినవారి మధ్య మిగిలిన విషయాల్లో వ్యక్తిగతమైన విరోధం కాని మనస్పర్ధలుకాని ఉండకూడదు. ఉండవుకూడా. ఇటువంటి అపూర్వమైన గౌరవపదవి నాకు లభిస్తుంది అని నేను అనుకోలేదు. అయితే శాసన సభా సభ్యుణ్ణిగా ఉండడంవల్ల కొద్ది అనుభవంవుంది అనుకోండి. అంతకు ముందుకూడా ఎదో చదువుకున్నందువల్ల ఈ పదవిలోవున్న బాధ్యత తెలియకపోలేదు. కాని నిన్నటివరకు ఇందులోవున్న విపరీతమైన బాధ్యత, బరువు నేను పూర్తిగా గ్రహించలేకపోయాను. కాని ఎవరూ, ఏ స్నేహితులూ ఇందులో ఇంతబాధ్యత వుందని చెప్పడం మూలాన గ్రహించినదేమీకాదు. రాను రాను 11, 12 గంటలనుంచి ఈ భారం మనమీద పడపోతోంది, ఎందుకు కోరుకున్నామా అని బాధిస్తోంది. సహజంగా, by nature (స్వభావసిద్ధముగా) ఎప్పుడైనా ఒక పనికి పూనుకుంటే ఆ పని పూర్తయేవరకూ అన్నంతినకుండా, నీళ్లుకూడా త్రాగకుండా పట్టుదలతో సాధించేవాణ్ణి. ఇందులోమాత్రం నాకు ఇటువంటిపట్టుదల కనిపించలేదు. గంటలు గడిచినకొద్దీ భారం పడుతోందనే భయం కలిగిస్తోంది. ఇటువంటి మహత్తరమైన గౌరవాన్ని సభవారు చేకూర్చినందుకు ఈవేళ నుంచి ఈ పదవి, ఈ సీటు గౌరవం నిలబెట్టడానికి, ఈ మిక్కుటమైన భారం వహించడానికి పూనుకొన్నాను. నా పరువు ప్రతిష్ఠలకోసం ప్రయత్నిద్దాం అని కాక ప్రత్యేకమైన మానవసేవ చేయడానికే ప్రయత్నిస్తాను. నన్ను సభవారు స్పీకరుగా ఎన్నుకొనడంతో వారి బాధ్యత తీరిపోలేదని మనవిచేస్తున్నాను. ఏ పార్టీ అయినప్పటికి అందరి ఉద్దేశంకూడా

[Sri Nallapaty Venkatramaiya] [23rd November 1953

మాధవసేవ చేయడమే. ఆ పద్ధతిమీదనే ఎదో ఒక పార్టీలో చేరి ఈ శాసనసభకు సభ్యులుగా వచ్చాము. అయితే పట్టుదలలు ఉండవచ్చు. పార్టీ ప్రోగ్రాములలో తేడాలు ఉండవచ్చు. అంతేకాని వ్యక్తిగతంగా సభ్యుల్లో ఎట్టి తగాదాలు లేవు. ఉండడానికి వీలులేదు. మీరందరూ ఒకే దృష్టి పెట్టుకొని ప్రజలక్షేమం, దేశక్షేమం ముఖ్య సూత్రంగా పెట్టుకొని అన్నివిధాల వారు తమ తమ బాధ్యతలను గుర్తించుకొని సామరస్యంగా సభను జయప్రదంగా నడిచేట్లు చేయవలసిన విధి అన్ని పార్టీలలోను ఉన్నది. నేను ప్రకాశంపంతులుగారి పార్టీ మెంబరుగా ఎలక్టు కాబడివున్నాను. ఈవేళ నాపార్టీకి, అన్ని పార్టీలకు tradition ప్రకారం, convention ప్రకారం అతీతుణ్ణి అయిపోయినాను. ఈ balance సరిగా పట్టడం నా ధర్మం. సత్యం, ధర్మం ఎప్పుడూ సుస్థిరంగా జయించాలి అనే అభిప్రాయంలో వుండేవాణ్ణి. అందులో న్యాయవాదివృత్తిలో 25 సంవత్సరాలు మునిగి తేలి వచ్చినవాణ్ణి కాబట్టి స్వభావసిద్ధంగా న్యాయం జయించాలి అనే పద్ధతిలోవాణ్ణి. నేను ప్రాక్టీసు పెట్టిన మొదటి రోజుల్లో న్యాయంగాని అన్యాయంగాని మన పార్టీ గెలవాలి అనే పట్టుదల నాకు వుండేది. రాను రాను లోకానుభవం ఎక్కువైనకొద్దీ మన పార్టీ ఓడిపోతే రెండు మూడు రోజులు దిగులుపడే అలవాటు పోయేది కాదు. తరువాత తరువాత అబద్ధంగా పెట్టిన కేసులో ఓడిపోతే నిర్లక్ష్యంగావుండే అలవాటు ఏర్పడింది. అనేకమంది జడ్జీలదగ్గర అనేక కేసుల్లో న్యాయవాదివృత్తిలో appear అవుతున్నాను. ఎట్టి సందర్భంలో అయినా మన పార్టీ గెలవడానికి వీలులేని పరిస్థితుల్లో జడ్జీలు త్రోవతప్పి మన పార్టీని గెలిపించినప్పుడు నేను ఏమాత్రం హర్షించలేదు. మన పార్టీ గెలిచింది అనిపించేది. రాను రాను నాకు ఇటువంటి పట్టుదల ఎక్కువైపోయింది. ఎట్టి పరిస్థితుల్లోను న్యాయం తప్ప రెండవది గెలవడానికి వీలులేదు. దొడ్డి త్రోవన తీర్పులు పొందడానికి ప్రోత్సాహం చెయ్యడంకాని సహకరించడం గాని చెయ్యలేనని అందుకు నా అంతరాత్మ ఒప్పుకోలేని స్థితిలోకి వచ్చాను. నాకు ఈ శాసనసభలో సభ్యత్వం అబ్బడానికి ప్రోత్సహించినవారు శ్రీ ప్రకాశంపంతులుగారు. వారి పార్టీ తరఫున ఈ శాసనసభలో సభ్యుడిగా గెలిచాను. అప్పటినుంచి అనుభవంమీద చూస్తున్నాను. గత అనుభవం వల్ల నయితేనేమి, పదిమందిని చూస్తున్నందువల్లనేమి, ఏ కారణంచేతనైతేనేమి, ఇక్కడ ఏ పరిస్థితుల్లో నయినా వ్యక్తిగత ద్వేషంగాని పార్టీ

ద్వేషంగాని, కుల, మత, వర్గ ద్వేషాలుకాని లేకుండా ఇక్కడి వ్యవహారాలు న్యాయదృష్టిలో నడపాలనే విషయం తెలుసుకున్నాను. ఇటువంటి దానికి మన సోదర సభ్యులందరు నాకు దోహదం ఇచ్చి నా పరువు ప్రతిష్ఠలను ఇనుమడింప చేస్తారని మనవిచేస్తున్నాను. నాకు సంబంధించినంతవరకు నేను అన్ని పార్టీలకు అతీతుణ్ణి. కాబట్టి నా దృష్టి అందుకు అనుగుణంగా, అందరి ఎడల ఒకే విధంగా వుండేట్లా ప్రవర్తింపచేయమని, అందుకు అవసరమైన బలాన్ని కలుగచేస్తారని ప్రతిక్షణం భగవంతుని ప్రార్థిస్తూ నేను విరమిస్తున్నాను.

Sri K. Krishna Rao:—అధ్యక్షా! మీరు ఆంధ్రరాష్ట్ర శాసన 4-50 p.m.
సభకు స్పీకరుగా ఎన్నికయినందుకు ముందుగా నేను అభినందించవలసి ఉన్నది. ఈ శాసనసభ చాలా ప్రత్యేకమైనటువంటి శాసనసభ. హిందూ దేశంలో రాష్ట్రాల్లో ఇటువంటిరాష్ట్రం ఎక్కడా ఈ విధంగా లేదు. ఆంధ్ర రాష్ట్ర శాసనసభలాంటి శాసనసభ ఉండనే ఉండదు. ఎందుకంటే జరిగిన ఒకటిన్నర సంవత్సరాల ఈ అనుభవంలో బహుశః ఈ ఆంధ్రరాష్ట్ర శాసన సభ్యులు అంతా, ప్రత్యేకంగా ఈ తట్టు ఉండేవాళ్లం శాసనసభ ప్రజాతంత్రంగా ఉండాలని కోరుతాం. ఒక పార్టీనియంతృత్వం మిగిలినటువంటి పార్టీలమీద నల్లేరుమీద బండిపోయే ధోరణి మేము సహించబోము. కేవలం ఒక పార్టీ అధిక సంఖ్యాకులుగా ఉన్నప్పుడు ఈ తట్టుఉండే అపోజిషన్ పార్టీ వాళ్లకు వారి వాదన తెలుపుకునేందుకు సంపూర్ణమైనటువంటి అవకాశాలు ఇయ్యాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఎందుకంటే దీన్ని గురించి గత ఒకటిన్నర సంవత్సరాలుగా మద్రాసు శాసనసభలో చాలా అవస్థలు పడ్డాం. దానివల్ల మద్రాసు శాసనసభలో మేము చాలా చర్యలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. రెండోది, గ్వాలియర్‌లో జరిగిన స్పీకర్ల కాన్ఫరెన్సులో బ్రహ్మాండమైనటువంటి శాసనసభకు చక్రవర్తిత్వం అంతటి అధికారం ఉన్నదనీ ప్రజాస్వామిక సంస్థలో ప్రజాతంత్రమునకు దాని ఎగ్జిక్యూటివ్‌పై ఖచ్చితంగా అధికారం ఉండాలనీ ఎగ్జిక్యూటివ్‌కు ప్రజాతంత్రంపై ఒత్తిడి ఉండరాదనీ చర్చింపబడింది. శాసనభలో బ్రహ్మాండమైన సాంప్రదాయాలు విఠల్‌భాయ్ పటేలు లాంటి సాంప్రదాయాలు, ఆయనవంటి ధైర్యంతో మమ్ములను రక్షించవలసినదనీ opposition ను రక్షించడమే ప్రజాతంత్రమును రక్షించడం అనీ, అదే స్పీకరు ధర్మం

[Sri K. Krishna Rao] [23rd November 1953

అనీ మనవిచేస్తున్నాను. రెండోదికొంతకాలం బులుసు సాంబమూర్తిగారు రాష్ట్రశాసనసభలో స్పీకరు పదవిలో ఉన్నారు. కొత్త సాంప్రదాయాలు తీసుకువచ్చారు. రాజకీయఅనుభవజ్ఞులైన మీరు May's Parliamentary Practice ను ఎక్కువగా పాటించక సాంప్రదాయాల్ని విఠల్‌భాయ్ పటేలు సృష్టించినటువంటి సమగ్రమైనటువంటి సాంప్రదాయాల్ని—ముఖ్యంగా ముందుకు తీసుకుపోవాలని చెబుతున్నాను. ఎందుకంటే మన ఆంధ్రదేశంలో ప్రజాతంత్రం రక్షించవలసిన అవసరం ఉన్నది. ఒక పార్టీ మరొక పార్టీపై హక్కుల భంగంచేయకుండా చేయాలి అనేది స్పీకరు ప్రత్యేక బాధ్యత. నేను సలహా ఇస్తున్నాననుకుంటే క్షమించండి. ఒక పార్టీ ప్రజాతంత్రమును మరొక పార్టీ ప్రజాతంత్రమును అణచివేయడం వచ్చినపుడు ఖచ్చితంగా ఏ పార్టీ ప్రజా తంత్రమును బలపరుస్తోందో ఆ పార్టీవైపు స్పీకరు ఉండాలనీ, అట్టి ప్రజాతంత్రం ఈ తట్టు నిలబడ్డవారిదైనా అధ్యక్షులు కాపాడాలనీ, ప్రజా తంత్రమును ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత స్పీకరుగారిదనీ, ప్రజాతం త్రంపై నిర్ణయాలు అయ్యే ఈ రోజుల్లో ప్రజాతంత్రం ముందుకు తీసుకు పోవాలంటే మీరు ఇక్కడి opposition ను కొంచెము శ్రద్ధగా చూడాలని చెబుతున్నాను. Opposition ను ఎంత support చేస్తే అంత గొప్ప అనీ మీ స్పీకరు ధర్మం ఖచ్చితంగా నిర్వహిస్తారనీ చెబుతున్నాను. ఎందుకంటే ఇక్కడ ఉన్న opposition వారం ఒక పార్టీ నియంతృత్వం క్రింద లేము అనీ, ప్రత్యేకంగా ప్రజాతంత్రం బలపరచుచున్నాము అనీ పూచీ పడు తున్నాం. ఒక వ్యక్తి నియంతృత్వంక్రింద లేము. దీన్ని గురించి ఒకటిన్నర సంవత్సరాలు జరిగినటువంటి బ్రహ్మాండమైన చరిత్రలో Constitutional History నేము నూతనమైనటువంటి సాంప్రదాయాలు తీసుకువచ్చి పెడుతూ ఉన్నాము అని ఆ రోజుల్లో మీకు తెలిసినటువంటి విషయమే. ప్రత్యేకంగా తెలియనవసరంలేదు. గ్వాలియర్‌లో జరిగిన స్పీకర్సు కాన్ఫ రెన్సులో చెప్పినట్టు ప్రజాతంత్రం రక్షించవలసిన ఏకైక బాధ్యత శాసన సభలో స్పీకరుగారిది. ఈ తట్టు ఉండే opposition మీరు రక్షించే విష యంలో దీని గురించి మీ neutrality తగ్గించి మాకు జరుగునటువంటి అన్యాయం continue కాకుండా చూడాలన్నది నా ముఖ్యమైన విన్నపం. ఇది ప్రత్యేకమైన Legislative Assembly అని, అటువంటి Legislative

23rd Novembr 1953] [Hon. T. Prakasam]

Assembly కి మీరు స్పీకరుగా ఉండడం గొప్ప విషయమని మిమ్ములను ముఖ్యంగా అభినందిస్తున్నాను. ఇంతటితో ముగిస్తున్నాను.

Hon. Sri T. Prakasam :— స్పీకరుగారి జవాబుదారీ క్రొత్తగా మనం సృష్టించడంలేదు. ఆదినుంచీకూడా స్పీకరు అనేటటువంటి ఆయన స్పీకరుగా election అయిన తరువాత ఏ పార్టీకి సంబంధించకుండా ఏ పార్టీతోటీ ఐక్యంకాకుండా తటస్థ విధానాల్ని అవలంబించటం స్పీకరు విధి. స్వభావసిద్ధంగా ఈ ప్రజానీకంతో కూడుకున్నటువంటి ప్రపంచంలో ప్రజల కోసం సంస్థలు ఏర్పడినవని ప్రజల్లో ఇప్పటివరకు అందరు ఒప్పుకొన్న సంగతి. అందుచేత మీరు మొదటిలోనే మాట్లాడారు. ఆ మాట్లాడినదాంట్లో చెప్పారు. స్పీకరు ఏవిధమైన సంబంధంలేకుండా ఏపార్టీతోటీ ఐక్యంకాకుండా న్యాయానికి ప్రజలకోసముచెప్పిన, చేసినటువంటిపని అని చెప్పి మీరుచెప్పారు. అందుచేత నేను చెప్పిందికూడా అదే. ఇతర దేశములలో జరుగుతున్న సంగతి అదే. స్వభావసిద్ధంగా మనుష్యజాతికి ఈ స్పీకరు ఉద్యోగం ఏర్పడ్డది. తరువాత Parliament అనేది స్థాపన అయినతరువాత వచ్చినటు వంటి సిద్ధాంతంకాదు. మానవునికి సంబంధించిన మనుష్యులు ఏదేశంలో నైనా ఏ కాలంలోఉన్నా సరే న్యాయం, ధర్మం చెప్పి ప్రజానీకానికి న్యాయం చేస్తాంగాని అన్యాయం చేయం. జాగ్రత్తగా పనిచేసి ప్రజల్లో ఎవరికైనా కష్టం అక్రమమైన పని చేయడానికి ఎంతమాత్రం అవకాశం లేదు స్పీకరు అనేటటువంటి వారికి. మన మానవులకు మనుష్యకోటిలో ఉండ వీలుగా న్యాయమైన విధంగా సిద్ధాంతాలు ఏర్పరచి దానిప్రకారం నడచినందువల్ల ప్రపంచ ప్రయోజనం చేశాము. దారితప్పకుండా ఆదారిని పోతే సరైనమార్గం చూపించి న్యాయానికి తప్పకుండా ఏర్పరచిన సంస్థ ఈ స్పీకరు సంస్థ అనేది. దానికి చెందినదిగనుక విస్తారంగా నేను ఉపన్యాసము చెప్పవలసిన సంగతి ఏమీలేదు. మీరు ధర్మం, న్యాయం అని చెప్పి ఉన్నారు. అన్యాయమైన సిద్ధాంతాలు తప్పు పనుల మీద ఆధారపడే పార్టీలు మనదేశంలో లేవు. ఏ కాంగ్రెసులో, ఏ ప్రజాపార్టీలో ఏ సోషలిస్టుపార్టీ కానివ్వండి అక్రమంగా అన్యాయంగా చేయము. ఒకే విధంగా న్యాయం చేస్తాం అన్న ప్రమాణంమీద సంస్థలు మనం మన దేశంలో ఏర్పరిచి పనిచేసుకుంటూ ఉన్నాం. చాలా కష్టాలు అనుభవించి

[The Hon. Sri T. Prakasam] [23rd November 1953

చిట్టచివరికి ఈదేశం విభజన చేసుకోవడంలో నేనుకూడావచ్చి పనిచేసిన వాడిని కనుక నాకు చాలా సంతోషం. మీా బోటివారికి ఈ అవకాశం రావడం, ఆంధ్రదేశంలో ఇప్పుడు స్వతంత్రం స్థాపించడం, ప్రపంచంలో ఉండే అన్నిదేశాలవారివలెనే ఆంధ్రజాతికూడా భేదాభిప్రాయాలున్నప్పటికి కలిసి పనిచేశారు. వ్యతిరేకపక్షంవారు కేవలం వ్యతిరేకించడం పనిగా పెట్టుకోరాదు. న్యాయం, అన్యాయం అనేది తేల్చడం అనేది మీాయొక్క డ్యూటీ అయి ఉన్నది. ఆ డ్యూటీ మీారు నిర్వర్తించ గలరని నాకు పూర్తిగా నమ్మకం ఉన్నది. మొదటినుంచీ జరిగిన వాటిని మీాకు మీారు మామూలుగా నేను పేరు ఇచ్చినప్పటికిన్ని క్రమంగా న్యాయంగా ఉద్యోగం సంపాదించారు. ఐతే మీారు చేయవలసిన కార్యక్రమం వారు చెప్పిన మోస్తరుగ సిద్ధాంతం న్యాయం ధర్మం బట్టి చేస్తారని నాకు నమ్మకం. విస్తారంగా నేను చెప్పేకంటే మిగిలినవారు మాట్లాడుతారు గనుక విరమిస్తున్నాను.

5-00 p.m. * Sri T. Nagi Reddy :—అధ్యక్షా! మనము ఒక చరిత్రను నిర్మించే సందర్భంలో సమావేశమైన అసెంబ్లీ యిది. మనము భారతదేశంలో ఒక నూతన అసెంబ్లీని నిర్మాణం చేసుకున్నాము. ఇది భారతదేశ చరిత్రకే నూతనమైనటువంటిది. ఇలాంటి సమయంలో సమావేశమైన నూతన ఆంధ్రరాష్ట్రంయొక్క ప్రప్రథమ శాసనసభకు తాము అధ్యక్షులుకావడము చాలా ప్రధానమైనది. ఈ పదవి చాలా బాధ్యతలతో కూడుకొని యున్నది. ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి కొన్ని నూతన సాంప్రదాయాలను అనుసరించవలసియుంటుంది. ఆ విధంగా మీారు ఈనూతన సాంప్రదాయాలను నిర్మించుటకు పూనుకుంటారని నేను ఆశిస్తున్నాను. ఎంతోమంది స్పీకర్లు ఎన్నుకొనబడ్డారు. కాని దేశానికి, కాలానికి అనుగుణ్యంగా అసెంబ్లీలో స్పీకర్లు, నూతన సాంప్రదాయాలను నిర్మించటం బహు అరుదు. ఒకదేశంలోని సమస్యలు, మరోదేశంలోవుండే సమస్యలు ఒకటిగానే వుండకపోవచ్చును, ఉండవుకూడా. అందుచేత మద్రాసు ఎసెంబ్లీలో మొదటినుంచి మేము ఒక సంగతి చెప్తూవచ్చాము. మన దేశంలోనిపరిస్థితులనుబట్టి అసెంబ్లీలో సమస్యలు ఉత్పన్నమౌతూవుంటాయి. ఇతరదేశాల పార్లమెంటరీ సాంప్రదాయాలను మనం మన శాసనసభలో అనుసరిస్తే మనకు సంబంధించిన సమస్యల చర్చకు ఆ సాంప్రదాయాలను

23rd November 1953] [Sri T. Nagi Reddy]

బట్టి చర్చకు అవకాశము వుండకపోవచ్చు. కనుకనే మన ఎసెంబ్లీ సరిక్రొత్త సాంప్రదాయాలను నిర్మించవలసిన అవసరం వున్నదని ఆనాడే చెప్పాము. మనదేశంలో కృష్ణరావుగారు చెప్పినట్లు నూతన సభా సాంప్రదాయాలను స్వాతంత్ర్య పోరాట సందర్భములో నిర్మించాము. నా చిన్నతనంలో చదువుకొనేటప్పుడు విఠల్ బాయ్ పటేల్, ఆనాటి సెంట్రల్ అసెంబ్లీలో రోజుకు ఆయన యిస్తూ వచ్చినటువంటి తీర్పులు బైట ఉండేటువంటి ప్రపంచాన్ని ఉద్రిక్తపరచి ప్రజల్ని ఎంతో ఉత్సాహ పరచినవని ఒకసారి జ్ఞాపకం చేసుకొంటే ఈనాడు ఆవిధమైన సాంప్రదాయాల్ని నెలకొల్పలేకపోతున్నాము అనే విషయాన్ని నేను మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ఆ సాంప్రదాయాలను స్మరించుకోవలసి యున్నది. భారతదేశంలో ఒక నూతన మార్గాన్ని సృష్టించుకోవడానికి ఈ రోజున నూతన ఆంధ్ర శాసనసభ ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. అంతేకాక కొద్ది రోజులక్రితం జరిగిన అఖిలభారత స్పీకర్ల సమావేశంలో తేలినటువంటి కొన్ని విషయాలు మనముందున్నాయి ఆవిషయాలలోకల్లా ప్రధానమైనటువంటిది ప్రశ్నోత్తరముల విషయం. శాసనసభలోని చర్చలన్నిటికంటె ప్రశ్నోత్తరాల సమయం చాలా ఉత్సాహపరచునటువంటి సమయం. ఆసమయం సక్రమంగా వినియోగింప బడటంలేదు అని ఆ సమావేశం అభిప్రాయపడింది. ప్రశ్నలకు సరియైన సమాధానాలు ప్రభుత్వం యివ్వకపోయినా స్పీకర్లు చూస్తూ ఊరికేవుంటారు. ప్రశ్నలు సాధారణంగా అన్నియు చాలామటుకు ప్రజలకు సంబంధించినవిగా వుంటాయి. అటువంటప్పుడు ఆప్రశ్నలకు ప్రభుత్వం సరియైన జవాబులు యివ్వడంలేదంటే ప్రజాసమస్యను వెనుకకు నెట్టినట్లౌతుందన్న విషయాన్ని మీదృష్టికి తీసుకురాదలచాను. అందుచేతనే ప్రశ్నలకు జవాబులివ్వగల్గినటువంటి సమయంలో నోటీసు అనేటటువంటి సాంప్రదాయాన్ని మనము మన అసెంబ్లీలో లేకుండా చేయవలెనని ఈ శాసనసభకు అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకునే సందర్భంలో వారికివిజ్ఞాపన చేస్తున్నాను. ఇదివరకు మీరుకూడా మద్రాసు శాసనసభలో సభ్యులుగా ఉన్నపుడు ఇటువంటి విషయాలు చాలా చూచివుంటారు. ఇదివరలో మద్రాస్ అసెంబ్లీలో ఒకప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ప్రభుత్వం 9 నెలలకు పైగాతీసుకొన్నది. ఆవిధంగా కాకుండా, ఇక్కడ ప్రశ్నలకు ప్రభుత్వంవారు వీలైనంత త్వరలో సరియైన జవాబులు యివ్వడానికి అధ్యక్షులు తోడ్పడాలని కోరుతున్నాను. మీరు ప్రజలకు, ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి సన్నిహిత

[Sri T. Nagi Reddy] [23rd November 1953

సంబంధాన్ని చేకూర్చేటటువంటి ఒక సాంప్రదాయం అనుసరించడం అత్యవసరమని నేను భావిస్తున్నాను. అందువలననే ఈ సాంప్రదాయాన్ని ఆచరణలో పెట్టాలని కోరుతున్నాను. తరువాత, వారానికొక రోజు non-official day ఉంటుంది. ఆరోజును non-official business కు వినియోగించుకోవడం చాలా అవసరం. ఆ రోజున సాధారణంగా ప్రతిపక్ష సభ్యులు (ఇనీషియేట్) initiate తీసుకొని non-official business కు వినియోగించవలసియుంటుంది. అయితే ఆ ఒకరోజునకూడా ప్రభుత్వం చేతులో వుంచుకొని వారి వ్యవహారాలకు వినియోగించే సాంప్రదాయంకూడా ఇదివరకున్నది. కనుక అటువంటి అలవాట్లు మన శాసనసభలో లేకుండా చేయవలెనని కోరుతున్నాను. మరొక విషయం: సాధారణంగా శాసనసభలో adjournment motions అంటూ ఉంటాయి. అత్యవసర విషయాలపై adjournment motion సభ్యులు ప్రతిపాదించవచ్చును. అటువంటి adjournment motion సాధారణంగా allow చేయడం లేదు. దానికి May's Parliamentary Practice అనే పుస్తకాన్ని quote చేస్తూ ఉంటారు. అయితే అది బ్రిటిష్ రాజ్యాంగ చట్టానికి సంబంధించింది. మన రాజ్యాంగచట్టం వేరు. మన పరిస్థితులు వేరు. అటువంటప్పుడు దానిని మనము ఒక authority గా తీసుకొని బ్రిటిషు పార్లమెంటరీ సాంప్రదాయాన్ననుసరించడం సరైన పద్ధతికాదు. మన పరిస్థితుల కనుగుణ్యంగా మన పద్ధతులను నిర్మించుకొనవలసియుంటుంది. మన భారత దేశంలో మన రాజ్యాంగ చట్టాన్నే అనుసరించాలి. ఇంతవరకు అనుసరించబడుతూన్న సాంప్రదాయాలు ప్రభుత్వపక్షం వారికి అనుకూలంగాను ప్రతిపక్షంవారికి వ్యతిరేకంగాను ఉంటోంది. అట్లుకాక ఈ సభలో ప్రజల కనుకూలమైనట్టి, సాంప్రదాయాల ననుసరించి అందరి హక్కులను సమానంగా కాపాడాలని మిమ్ములను కోరుతున్నాను. ఇక్కడ అనుసరింపబడే రాజ్యాంగచట్టం, సాంప్రదాయాలు దేశంలోని ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడాలి. మనది భారతదేశంలో నూతనంగా నిర్మింపబడుతున్న భాషా ప్రయుక్త రాష్ట్రం. మనం అనుసరించే సాంప్రదాయాలు దేశంలోని మిగతా రాష్ట్రాల వారుకూడా అనుసరించే టటువంటివిగా ఉండాలి. అంటే మనం మిగతా వారికి ఒక సక్రమమైన క్రొత్త మార్గాన్ని చూపించినవారమవుతామన్నమాట. కనుక నా సూచనలతో అంగీకరిస్తారని ఆశిస్తూ నూతన

23rd November 1953]

[Sri Rokkam Lakshmi Narasimham Dora]

ఆంధ్రరాష్ట్ర ప్రప్రథమ అసెంబ్లీకి తాము ప్రథమ స్పీకరుగా ఎన్నుకో బడినందులకు నా అభినందనలను తెలియజేస్తూ విరమిస్తున్నాను.

* Sri Rokkam Lakshmi Narasimham Dora :—అధ్యక్షా ! 5-15 p.m. ఆంధ్రరాష్ట్ర ప్రథమ ఎసెంబ్లీకి మీరు అధ్యక్షులుగా ఎన్నికైనందులకు మా పక్షంతరఫున అభినందిస్తూ యున్నాను. సభానాయకుడు, ప్రతిపక్ష నాయకుడు మీ బాధ్యతల గురించి, సభా సాంప్రదాయాలను గురించి విపులంగా ముచ్చటించారు. మీ వయస్సు, మీ విజ్ఞానము మాకు విశ్వాసం కల్గిస్తూఉన్నవి మీరు సభా సాంప్రదాయాలు పాటిస్తారని. ఈ నాడు అభినందన పొందుతూయున్నా మీరు, ఈ సభానంతరంకూడా అట్టి అభినందనలకు పాత్రులవుతారని నాకు గాఢ విశ్వాసం కలదు. మన ఎసెంబ్లీలోగల పార్టీ విభేదాలు తీవ్రపక్ష విభేదాలు, అనేకవర్గాలు మీకు ఒక గడ్డు సమస్యగానే ఉండగలవు. ఐనా మీ చాకచక్యము, మీ బుద్ధికౌశల్యము, మీ అనుభవం, మీరు వకీలుగా గడించిన పరిజ్ఞానం మీకు సహాయపడగలవు. సభా సాంప్రదాయాలను గురించి మీ విధులనుగురించి చెప్పవలసిన అవసరంలేదు. ఆ సభా సాంప్రదాయాలను, విధులను పాటించడానికి బద్ధకంకణులైయే మీరు ఈ పదవి స్వీకరించారు. మరొకసారి మాపార్టీ తరఫున మనఃపూర్వకంగా మిమ్మును అభినందిస్తూ యున్నాను.

* Sri B. Krishnamurthy Rao :—అధ్యక్ష మహాశయా! భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతప్రకారం ఆంధ్రజాతి మొట్టమొదట రాష్ట్రాన్ని సంపాదించుకున్న సమయంలో ఆ రాష్ట్రానికి ప్రప్రథమంగా మీరు శాసనసభా అధ్యక్షులు కావడం మీ అదృష్టం; ఈ శాసనసభా అధ్యక్ష ఎన్నిక సందర్భంలో, శాసనసభ్యులుగా పాల్గొనుట మా అదృష్టం అని మాత్రం చెప్పుచున్నాను. ఇరువైపులా ప్రతిపక్షంవారు, ప్రభుత్వపక్షంవారు అధ్యక్ష ఎన్నికలో పోటీచేసి నెగ్గినవారిని అభినందించుట గర్వించతగిన శుభసమయం. ఒక విషయం మాత్రం అధ్యక్షులవారికి మనవి చేసుకుంటున్నాను. ఈ శాసనసభలో జరిగేటటువంటి నిర్ణయాలన్నీ కూడా యావద్భారతదేశ రాజకీయాలలో మహత్తరమైన మార్పులు తెచ్చేవి అగుచున్నవి. ఇచట విభిన్నవర్గాలు విభిన్న తరగతులు, విభిన్న సిద్ధాంతాల

[Sri B. Krishnamurthy Rao] [23rd November 1953

కలయిక. ప్రతిరోజూకూడా కేవలం సిద్ధాంతాలపైన రాద్ధాంతాలుగా తయారయ్యే ఎసెంబ్లీ అని మనవిచేస్తున్నాను. ఇన్ని సిద్ధాంతాలతో ఎన్ని దృక్పథాలు వెల్లడిచేసుకున్నా ముఖ్యంగా రెండు పక్షాలుమాత్రం ఉన్నవి. రాజకీయంగా పార్లమెంటరీ వ్యవహారాలలో అనుభవం గడించిన పక్షము ఒకటి. అనుభవంలేని నావంటి యువకపక్షం ఒకటి. మేము పార్లమెంటరీ సాంప్రదాయాలలో అనుభవజ్ఞులంకాము. ఏ పక్షానికి చెందినవారమైనా చాలా ఉద్రేకంతో ఉబ్బూతలూగే యువకులంకాబట్టి అనేక పర్యాయాలు పొరపాటు చేయవచ్చును. మీరు సభాధ్యక్షులుగా మమ్ములను చక్క దిద్ది సరియైన మార్గమున నడిపించి పార్లమెంటరీ పద్ధతులలో అనుభవజ్ఞులుగా చేయగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

Hon. Sri G. Latchanna:— అధ్యక్షా! రాష్ట్రశాసన సభకు తమరు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందులకు కృషికార్ లోక్ పార్టీ తరఫున మా ధన్యవాదాలు. ఈ సభా సాంప్రదాయాలను గురించి, సభ్యులయొక్క ప్రాథమిక హక్కుల రక్షణ గురించి పెద్దలూ, మిత్రులందరూ ప్రసంగించియున్నారు. దానిమీద నేను విపులంగా ప్రసంగించడం చెప్పినదే చెప్పడం అవుతుంది. అందుచేత న్యాయవాదిగ మీరు గడించిన అనుభవం పురస్కరించుకొని ఈ సభాధ్యక్షుడుగా మీరు సభా సాంప్రదాయాలను సంరక్షిస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్ర శాసనసభా ప్రతిష్టను, ప్రథమ ఆంధ్ర శాసనసభా అధ్యక్షులుగా మీరు స్థాపించగలుగుతారనీ, శాసనసభా మర్యాదలు తమ ఆధ్వర్యమున, తమ నాయకత్వమున సక్రమంగా పాటించబడి, మొత్తంమీద ఆంధ్రజాతికే ప్రతిష్ట తేగల్గుటకు మార్గదర్శకులు కాగల్గుతారని ఆశిస్తూ మరొకసారి నా అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Hon. Sri T. Viswanatham:—అధ్యక్షా! ఇది చాలా శుభ సమయం. చెప్పవలసిన సంగతులన్నీ మిత్రులు చెప్పారు (నవ్వు). మా పార్టీ పక్షాన మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మేమంతా అటు ఉన్నవారముగాని, ఇటు ఉన్నవాళ్లంగాని తెలిసో తెలియకో మా విధులను అతిక్రమించడం జరుగగలదు (నవ్వు). మీ ఆదరణ అభిమానాలతో న్యాయబుద్ధితో మీరు మమ్మల్ని సంస్కరించి ఈ శాసన

23rd November 1953] [Hon. Sri T. Viswanatham]

సభా గౌరవాన్ని అత్యంత ఉచ్చస్థితికి తీసుకువచ్చే భాగ్యం మీాకు కల్గిందని మా అభినందనలు తెలియజేస్తున్నాను (నవ్వు).

* Sri P. V. R.Gajapathi Raju :—Mr. Speaker, Sir, with you in the Speaker's seat, I will test your justice immediately by claiming indulgence to speak in English in the Assembly. I know that it is difficult at this juncture to test you on another point also, but without disputes, I would like to point out that on behalf of the Praja Socialist Party of India (loud applause) I congratulate you on the high office that you occupy this evening. I know that you will be fair in your dealings with all sections of people. I have very little experience in the legislature having known as speaker Mr. Siva Shanmukham Pillai of Madras. I know he endeared himself to all of us and I for one was very sorry to miss the Madras Assembly if only for him. I think that when your term of office is over, you would have endeared yourself to members as well and as much as Sri Siva Shanmukham Pillai has and now that you have taken over his mantle I hope that you will also follow the right procedure in this Assembly. I know many Members object to May's Parliamentary Practice. But I feel that it is not enough to throw over-board all conventions at all times. We must evolve our conventions slowly and even though the Speaker of the Madras Assembly used to quote May's Parliamentary Practice quite often, I can assure you that many of the conventions that developed in the Madras Assembly were other than those which are found in May's Parliamentary Practice. In the same way we should continue the traditions of the Madras Assembly which suit us and in due course of time in our Assembly too with your guidance new conventions will be evolved and after the next general elections in 1956 when the new Speaker comes, he will have the guidance from this House.

Sri C. V. K. Rao: అధ్యక్షా! నేను కూడా మీారు స్పీకరుగా ఎన్నికైనందుకు హృదయపూర్వక అభినందన తెలుపుచున్నాను. ఈ House లో రెండేరెండు రకాల పార్టీలున్నాయని నా అభిప్రాయం. ఒకటి అధికారంలో ఉన్నవారి పార్టీ. రెండవది అధికారంలో ఉన్నవారి తప్పులు చేయకుండా చూచేపార్టీ (నవ్వు). ఈ రెండే రెండు పార్టీలున్నాయని నా అభిప్రాయం. కనుక ఈ రెండు వర్గాలమధ్య ఈ సమావేశం సాగింప

[Sri C. V. K. Rao] [23rd November 1953

వలసియుంటుంది. ఏది ఎట్లా ఉన్నా గత ఎసెంబ్లీలో గడించిన అనుభవాన్ననుసరించినా భయం ఏమిటంటే అధికారంలోయున్న పార్టీ వారిదే పై చేయి చేయాలని చూస్తూయుంటారు. దానివల్లనే అన్ని నష్టాలూ, కష్టాలూ వస్తాయి. వాటిని ఎక్కువకాకుండా తగిన పద్ధతిలో నడుపుటకు దేశ సౌభాగ్యం, దేశప్రజల హక్కులూ రక్షించుటకు ఈ స్థానంలో యున్న మీకు చక్కని అవకాశం ఉంది. కనుక ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండా, ముఖ్యంగా అధికారంలోయున్న పార్టీ తన ధోరణిలో నడిపించుటకు రూల్సు చట్టాలు నియమాలు తన పంథాకు తిప్పుకొని నడిపించే విధానం కొంచం కనబడుతే ఇతరులయొక్క హక్కులను కాపాడుటకు తగిన శ్రద్ధ తీసుకుంటారని నేను ఆశిస్తూ యున్నాను. మీరు చాలా నమ్రతతో ఓపికతో వినడం, మేము మాట్లాడే విషయాలకు ప్రోత్సాహం కల్గజేయడం చూస్తూంటే మా ఆశ సఫలమవుతుందని నేను ఆశిస్తూ యున్నాను. నిజంగా నేను కోరేది మీరు ఇంకా ముందుగానే ఎన్నికై యుండవలసినది (నవ్వు). ఎందుచేతనంటే మీరు ఎన్నిక కాకముందు ఈ సభలోయున్న ఇద్దరు సభ్యుల స్వాతంత్ర్యము అధికారంలోయున్న పార్టీచే అరికట్ట బడింది. వారు శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య, శ్రీ ప్రగడ కోటయ్య గారలు. వారు కోర్టుయొక్క నిష్పాక్షిక నిర్ణయంద్వారా బయటికి రావలసి వచ్చింది. రెండవది, మిగతా సభ్యులందరుకూడ ఈ విషయములో తగినటువంటి ఒత్తిడి చేయడం ద్వారాకూడ రావలసివచ్చిందని అనుకుంటున్నాను. ఇది చాలా చిన్న విషయము. కనుక ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కె. క్రిష్ణారావుగారు చెప్పినట్టు మీరు ఏ పార్టీ విభేధాలు పాటించకుండా, అన్ని పార్టీల వారికి, ప్రతిపక్షానికి కూడ అన్ని విషయాలలోను సమానావకాశాలిస్తూ, జాగ్రత్తగా మీ బాధ్యతను నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. ఈ నూతన ఆంధ్ర రాష్ట్రములోని శాసనసభకు మీరే ప్రప్రథమంగా అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఇప్పుడు ప్రభుత్వము ఒక మిశ్రమ మంత్రివర్గములో ఏర్పడినది. కనుక అటువంటి ప్రభుత్వము ఏర్పడినటువంటి ఈ పరిస్థితిలో మీరు ఈ శాసనసభకు అధ్యక్షులు గావడమంటే, మీరు నిష్పాక్షిక బుద్ధితో, పార్టీ విభేధాలు పాటించకుండా కేవలం ప్రజల యొక్క క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని, వారి హక్కులు కాపాడడానికి తగినవిధంగా అధికార వర్గాన్ని సరియైన దారిలో పెట్టడానికి ప్రయత్నించే వారిని Support చేయడం

23rd November 1953] [Sri C. V. K. Rao]

ద్వారా మీ బాధ్యత, మీ కర్తవ్యం నెరవేర్చవలసి యుంటుందని చెప్పటకు సాహసిస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

Sri Pragada Kotiah :- అధ్యక్షా! ముఖ్యంగా, ఇదివరకు కిసాన్ మజ్దూర్ పార్టీ సభ్యులుగా ఉన్నటువంటి ఒకరు ఈ రోజున ఈ నూతన ఆంధ్రరాష్ట్ర శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నిక అవడం అంటే మా అదృష్టమని నేను అభిప్రాయపడుచున్నాను. ఈ సందర్భమున మీకు మా పార్టీ తరపున అభినందనలు తెలియచేస్తున్నాను. కాని ముఖ్యంగా ఈ శాసన సభలో వివిధపార్టీలు ఉన్నప్పటికి, అధికారంలో ఉన్నటువంటి పార్టీ, అధికారంలో లేనటువంటి మరొకపార్టీకి మాత్రమే వ్యవహారం జరపడానికి అవకాశాలున్నాయి అనేది ఈనాటి ఎన్నికలవల్ల చాలా స్పష్టపడింది. అంతమాత్రంచేత శాసనసభలో ఉన్నటువంటి వివిధపార్టీలయొక్క దృక్పథం మారిపోయిందని చెప్పుకోవలసినటువంటి అగత్యంలేదు. ముఖ్యంగా, మనకు ఇప్పుడు ప్రత్యేక రాష్ట్రము ఏర్పడినది. ఈ సందర్భమున మనము మనకు తగినటువంటి నూతన సాంప్రదాయాలను నెలకొల్పవలసియున్నది. అటువంటి ఈ ప్రత్యేక పరిస్థితులలో ప్రజలయొక్క హక్కులను కాపాడడానికోసము, లేదా శాసనసభ్యులందరి హక్కులను కాపాడడానికోసం, ప్రజలయొక్క న్యాయమైనటువంటి సమస్యలను పరిష్కరించే నిమిత్తం, సరియైన నూతన సాంప్రదాయాలను నెలకొల్పడానికి మీ అధ్యక్షతపదవి దారితీస్తుందని ఆశిస్తూ నేను ఇంతటితో విరమిస్తున్నాను. 5-26 p.m.

* Sri K. V. Ramesam :—అధ్యక్షా! నేను ఈ సందర్భమున ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. ఈ అధ్యక్షపదవి పోటీలో ఆరంభమున నేనుకూడ ఒకఅభ్యర్థిగా నిలబడి, తరువాత ఉపసంహరించుకోవడం జరిగింది. దీనికి ముఖ్యమైన ఒక కారణమున్నది. నూతనంగా ప్రారంభమగుచున్నటువంటి ఈ రాష్ట్రములో ఐక్యత అనేది చాలా అవసరమని గమనించి, ఈ సందర్భమున పోటీ ఉండకూడదని, హృదయపూర్వకముగా నా అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడం సంభవించింది. ఇందువల్ల కొంత మంది సభ్యులకు ఆశాభంగము కావచ్చును. ముఖ్యంగా విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రజలకు కొంత ఆశాభంగము కలుగవచ్చు. కాని ప్రస్తుత పరిస్థితులు గమనించవలసియుంటుంది. ఈ సందర్భమున ముఖ్యంగా ఒక 5-28 p.m.

[Sri K. V. Ramesam] [23rd November 1953

